RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 330 పేజీలు - 08 సోమవారం 20 అక్టోబర్ 2025

## ఘోర రోడ్డు ప్రమాదం..
# ముగ్గురి మృతి

**తొలి అక్షరం/హైదరాబాద్ అక్టోబర్ 19:** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసిఫాబాద్ మండలం మోతుగూడ వద్ద జాతీయ రహదారిపై కారు.. బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వాంకిడి మండలం బెండారం గ్రామానికి చెందిన ఓ యువకుడు దీపావళి పండుగకు సోదరి, ఆమె పిల్లలను తీసుకెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో జగన్ (27), అక్క అనసూయ(32), ప్రజ్ఞశీల్(4) మృతి చెందారు. మరో పాపకు తీవ్రగాయాలు కావడంతో కాగజ్ నగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.






## దీపావళి శుభాకాంక్షలు

తొలి అక్షరం చైర్మన్, చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు పాఠకులకు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు నేడు దీపావళి పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం 21-10-2025) సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

## గిన్నిస్‌కెక్కిన అయోధ్య
# ‘దీపోత్సవం’..

మంత్రముగ్ధులను చేసిన లేజర్ షో..!




## తక్షణ కాల్పుల విరమణకు పాక్, అఫ్ఘాన్ అంగీకారం



**తొలి అక్షరం/దోహా, అక్టోబర్ 19 :-**పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఖతార్, తుర్కియే మధ్యవర్తిత్వంలో శనివారం జరిగిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరింది. రానున్న రోజుల్లో మరిన్ని సమావేశాల్లో పాల్గొనేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. కాల్పుల విరమణ కొనసాగింపు, దాని అమలును నమ్మదగిన రీతిలో తనిఖీ చేయడం కోసం సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించాయి. ఖతార్ విదేశాంగ శాఖ ఆదివారం ఈ వివరాలను వెల్లడించింది. దాదాపు వారం పాటు ఇరు దేశాల మధ్య జరిగిన ఘర్షణల్లో, పదుల సంఖ్యలో మరణించగా, వందలాది మంది గాయపడిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో
# యాదవులది కీలక పాత్ర

- నమ్మకానికి మారుపేరు యాదవులు
- సీఎం రేవంత్ కీలక వ్యాఖ్య





**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :-** హైదరా బాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆ ధ్వర్యంలో అత్యంత వైభవంగా జరి గిన సదర్ కార్యక్రమంలో ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నా రు. తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తు న్నారని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పి స్తామని ఈ సందర్భంగా ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ - ఎన్టీ ఆర్ స్టేడియంలో యాదవ సోదరు లు శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సదర్ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి ప్రసంగిం చారు. నమ్మిన వారికోసం ఎంత కష్ట మొచ్చినా, నష్టమొచ్చినా యాదవులు అండగా నిలబడుతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని ప్రశంసించారు. యాదవ సోదరుల ఖదర్ హైదరా బాద్ సదర్ అని, ఎంతో చరిత్ర కలి గిన సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరి నప్పుడు వెంటనే ఆమోదించడమే కాకుండా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. యాదవుల సహకా రంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముం దుకు తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తో పాటు సదర్ సమ్మేళన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లోజుల, ఆశన్న
# విప్లవ ద్రోహులు..






## తెలుగు ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు
# దీపావళి శుభాకాంక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీపావళి ప్రాశస్త్యాన్ని తెలియచెబుతూ సీఎం చంద్రబాబు, రాష్ట్రం ప్రగతి పథంలో ప్రకాశించాలని ఆకాంక్షించారు. ‘దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్ ఎ దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే ఎఎ పరబ్రహ్మగా మిగతా2లో...

## ఇంతకు ముందు లెక్క ఉండది..
## అందరి లెక్కలు తేలుస్తాం : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :-**కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలిందేనని.. తెలంగాణ మళ్లీ పట్టాలు ఎక్కాల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఇంతకు ముందు లెక్క ఉండదని.. అందరి లెక్కలు తేలస్తామన్నారు. రాజేంద్ర నియోజకవర్గానికి చెందిన మాజీ డీసీఎంఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఆయన కుమారుడు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, 2018లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసిన అంజిబాబు దంపతులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ఆక్రమణల పేరుతో పేదల ఇండ్లను కూలుతున్నారని.. ఇప్పటివరకు ఒక్క బడా వ్యక్తి ఇంటిని కూల్చలేకపోయిందని.. మూసీకి అడ్డంగా కడుతున్నవారిని ఎవరూ పట్టించుకోవట్లేదని విమర్శించారు. బడా నేతల ఇళ్లు కూల్చివేసేందుకు హైడ్రాకు దారి దొరకడం లేదని.. కానీ, మిగతా2లో...

## వైసీపీపై పవన్ కల్యాణ్
# సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్ అక్టోబర్ 19 :-** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వైసీపీపై తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని అభివర్ణించారు. ప్రజలంతా దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలి. రాష్ట్రంలోని వైసీపీ పార్టీపై మరోసారి విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో నయా నరకాసురులను మిగతా2లో...

## తెలంగాణలో
# మళ్లీ వానలు..!



**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :-**తెలంగాణలో రాగల మూడు నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు మిగతా2లో...

## నక్సల్స్ రహిత జిల్లాలకు
# మహర్థశ: కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :-** తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ పడుతుందని ఆయన అన్నారు. గత మూడు రోజుల్లోనే మూడు వందల మంది నక్సల్స్ లొంగిపోయారని, అందులో తెలుగు వారు ఎక్కువ మంది ఉన్నారని ఆయన ఆదివారం అంబర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు. పదేళ్ళ క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్స్ ప్రభావిత జిల్లాలు, ఇప్పుడు 11కు తగ్గాయని అన్నారు. అవి కూడా నక్సల్స్ మిగతా2లో...

## దేశ భద్రత విషయంలో
# రాజీ పడే ప్రసక్తే లేదు

- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ట్వీట్..!



**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :-** :కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం ‘ఎక్స్’లో సంచలన పోస్టు పెట్టారు. తెలంగాణలోని రాజకీయ నాయకులకు స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం పేరుతో ప్రసంగాలు చేస్తూ.. ఒకవైపు మావోయిస్టుల సాయుధ మిగతా2లో...

# మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు..

తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :-దేశంలో మావోయిస్టుల లొంగుబాట్లకు సంబంధించి తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో ఇటీవల పోలీసులు ఎదుట లొంగిపోయిన మల్లోజుల వేణు గోపాల్ , ఆశన్నలు వంటి నేతల వ్యవహారాన్ని ప్రత్యేకంగా గుర్తించి, వారిని విప్లవ ద్రోహులుగా పేర్కొంది. శత్రువుల ఎదుట లొంగిపోయి పార్టీ నష్టానికి కారణమైన నేతలకు తగిన శిక్ష ప్రజలే విధిస్తారని మావోయిస్టు కేంద్ర కమిటీ పేర్కొంది. పార్టీ కేంద్ర కమిటీతో చర్చించకుం డానే వారిద్దరు లొంగిపోయారని ఆరోపించింది. వారిద్దరినీ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపింది. ప్రాణభీతి ఉన్నవారెవరైనా లొంగిపోవచ్చు ని.. కానీ ఆయుధాలు మాత్రం అప్పగించకూడదని కోరింది. గత కొన్ని రోజులుగా కీలక మావోయిస్టు నేతలు లొంగిపోతున్నారు. కాగా 2 రోజుల్లో 258 మంది లొంగిపోయారని అమిత్ షా ట్వీట్ చేసిన నేపథ్యంలో ఈ లేఖ కలకలం సృష్టిస్తోంది. '2011 చివరి నుంచి విప్లవోద్యమం గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వస్తోంది. 2018లో మవోయిస్టు పార్టీ ఒకసారి తాత్కాలిక వెనుకంజ వేసింది. అప్పటి నుంచి మల్లోజుల బలహీనతలు బయటపడ్డాయి. 2020 కేంద్ర కమిటీ సమావేశంలో.. మల్లోజుల దండకారణ్య విప్లవాచరణలోని కొన్ని లోపాలపై సొంత విశ్లేషణలతో నిర్ధారించి ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్ర కమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికప్పుడూ జరిగిన కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో ఆయన తప్పుడు రాజకీయ భావనలను పార్టీ విమర్శించింది. అనంతరం ఆయనను పార్టీ సరిదిద్దడానికి కృషి చేసింది. 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని, అహంభావాన్ని, తీవ్రమైన



పెత్తందారీతనాన్ని విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. అయితే, 2025 మే నెలలో జరిగిన ఆపరేషన్ కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత మల్లో జులలో దీర్ఘకాలంగా ఉన్న సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరి ల్లేలా చేశాయి' అని అభయ్ లేఖలో పేర్కొన్నారు. 'విప్లవానికి ద్రోహులుగా మారిన మల్లోజుల, ఆశన్నల ముఠా సరైన మార్గంలో విప్లవ ఉద్యమాన్ని పునర్మిస్తామనడం బూటకం. వాళ్ల కేంద్ర, రాష్ట్ర ఇంటజిజెన్స్ ఏజెన్సీల నియంత్రణలో ఉంటూ చేసే ప్రజా పోరాటాలు, నిర్మించే విప్లవ ఉద్య మం, ప్రభుత్వ ప్రాయోజిత ప్రజా పోరాటాలుగా, విప్లవ ఉద్యమంగానే ఉంటాయి. అందుకే ఈ విప్లవ ద్రోహులు ప్రజాపోరాటాల పేరుతో ప్రజల వద్దకు వస్తే వారిని తన్ని తరమాల్సిందిగా పిలుపు నిస్తున్నాం. కగార్ యుద్ధంతో ప్రాణభీతి ఉన్నవారు ఎవరైనా లొంగిపోతే లొంగిపోవచ్చు కానీ.. పార్టీకి, విప్లవ ప్రజలను చెందిన ఆయుధాలను శత్రువుకు అప్పగించకూడదని కోరుతున్నాం. అది విప్లవ ద్రోహమే కాకుండా విప్లవ ప్రతి ఘాతకత అవుతుంది. విప్లవ ప్రతిఘాతకులను విప్లవ ప్రజలు శిక్షించక తప్పదు' అని లేఖలో అభయ్ హెచ్చరించారు. 'విప్లవోద్యమంలో వెనకంజలు, ఓటములు తాత్కాలికమే' 'భారతదేశంలో ఉత్పత్తి సంబంధాల్లో మార్పులు- మన రాజకీయ కార్యక్రమం', 'భారతదేశంలో కులసమస్య మన దృక్పథం', 'భారతదేశంలో బాతుల సమస్య- మన పార్టీ వైఖరి', 'భారతదేశంలో దళారీ నిరంకుశ బూర్జువా వర్గం పై పార్టీ వైఖరి -రాజకీయ కార్యక్రమం' డాక్యుమెంట్లను మరింతగా సంశ్లేషించి మారిన సామాజిక పరిస్థితులకు, మారుతున్న విప్లవయుద్ధ స్వాభావిక లక్షణాలకు తగినట్టుగా మన రాజకీయ- సైనిక పంథా మరింతగా సంపన్నం చేసుకుని భారత విప్లవోద్యమాన్ని కొనసాగిద్దామని యావత్తు దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నాం. విప్లవోద్యమంలో వెనకంజలు, ఓటములు తాత్కాలికమే సోను, సతీష్ ముఠా ద్వారా సృష్టించబడ్డ ఈ స్థితిని పార్టీలో ఏర్పడిన సంక్షోభంగా గుర్తించి, ఈ సంక్షో భాన్ని అధిగమిద్దాం. ప్రస్తుతం మన స్వీయాత్మక శక్తులు నష్టపోయి, బలహీనపడ్డ స్థితిని అంగీకరిస్తూ, మన విప్లవోద్యమంపై శత్రువు. అధికృత సంపాదించిన స్థితిని గమనంలో ఉంచుకుని పార్టీని, పీ.ఎల్.జి.ఎ.ను, ఐక్య సంఘటనను మొత్తంగా విప్లవోద్యమాన్ని కాపాడుకుం టూ దేశవ్యాప్త విప్లవోద్యను పునర్నిర్మాణానికి పూనుకుందాం. సోను, సతీష్‌లు శత్రువుకు సరెండరయినా రేపు మరొకరు సరెండరైనా మన పార్టీ శత్రువుకు సరెండర్ కాదని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నాం. వర్గాలున్నంతకాలం వర్గ పోరాటాలు వాటి ఉన్నత రూపాలుగా ప్రజాయుద్ధాలు కొనసాగడం తిరుగులేని చారిత్రక నియమం. ఈ నియమాన్ని లొంగుబాట్లు మార్చలేవు. కాబట్టి తాత్కాలిక వెనకంజలో సైతం విప్లవోద్యము పురోగమనం కోసం కృషి చేయడానికి గొప్ప ఆత్మవిశ్వాసంతో, ధైర్యసాహసాలతో ముందుకుసాగుదాం అంతిమ విజయం ప్రజలదే' అని అభయ్ పేర్కొన్నారు.

# మా ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని తొలగించి భూభారతి తెచ్చాం : రేవంత్

తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :- భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు మీ మీద తిరగబడే అవకాశం ఉందని అన్నారు. లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శిల్పకళావేదికలో సిఎం మీడియాతో మాట్లాడుతూ.. కన్నతల్లి పై ఉన్న మమకారాన్నే తెలంగాణ ప్రజలు భూమిపై చూపించారని, గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారిందని విమర్శించారు. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలని చూశారని, తమ గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు..బిఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణం అని అన్నారు. అధికారంలోకి వస్తే.. ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చామని,




తమ ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని తొలగించి భూభారతి తెచ్చామని తెలియజేశారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదని..ఇచ్చినా పరీక్షలు పెట్టలేదని, ఒకవేళ పరీక్షలు పెట్టిన ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి అని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో టిజిపిఎస్సి పునరావాస కేంద్రంగా ఉండేదని, తమ ప్రభుత్వం రాగానే టిజిపిఎస్సిని



ప్రక్షాళన చేశామని రేవంత్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టుల్లో కేసు వేసి ఆపాలని చూశారని మండిపడ్డారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశామని, త్వరలో గ్రూప్- 3,4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. దేశ జిడిపిలో తెలంగాణ వాటా ప్రస్తుతం 5 శాతంగా ఉందని, జిడిపిలో తెలంగాణ వాటా త్వరలో నే 10 శాతానికి చేరాలని కోరారు. ఉద్యోగులు కష్టపడి తేనే.. ప్రజలు సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)

నెట్‌వర్క్‌లకు మద్దతు ఇస్తున్న వారు వెంటనే తమ సంబంధాలు తెంచుకోవాలని.. లేనిపక్షంలో వారి బండారం బయటపడడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్ట్ నెట్‌వర్క్ వద్దే ఆగవని.. అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడే వ్యవస్థ మొత్తం వెలికి తీసి కఠినంగా అణచివేస్తాయన్నారు. ఎవరైనా సరే.. ఎంత పెద్దవారైనప్పటికీ.. దేశ భద్రత విషయంలో మావోయిస్టుల వైపు నిలబడితే క్షమించేది లేదన్నారు. జాతీయ భద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల మావోయిస్ట్ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ సహా పలువురు మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. అయితే, ఆయన మావోయిస్టులతో తెలంగాణకు చెందిన పలువురు రాజకీయ నేతలకు సంబంధాలు ఉన్నట్లుగా పేర్కొన్నారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి, మావోయిస్ట్ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని పేర్కొన్నారు. మావోయిస్టు గెరిల్లాలు, కొందరు తెలంగాణ రాజకీయ నేతల మధ్య కుమ్మక్కైనట్లుగా మల్లోజుల చెప్పినట్లుగా జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఈ అంశంపై రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. మావోయిస్టులతో సంబంధాలున్న నేతలు ఎవరూ? అనే చర్చ సాగుతుంది. ఈ క్రమంలో పత్రికల్లో వచ్చిన వార్తలకు సంబంధించిన క్లిప్పింగ్‌ను షేర్ చేస్తూ కేంద్రమంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# రేవంత్ రెడ్డికి బూతులు, ప్రతిపక్షాలపై తిట్లు తప్ప.. రైతుల మీద సోయి లేదు.. హరీశ్‌రావు ధ్వజం



తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 19 :- రేవంత్ రెడ్డికి బూతులు.. ప్రతిపక్షాల మీద తిట్లపై ఉన్న సోయి రైతుల మీద లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ధ్యాస తప్ప.. పత్తి, మొక్క జొన్న రైతుల తిప్పలు కనపడటం లేదా అని ప్రశ్నించారు. యుద్ధప్రాదిపాదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ రైతులతో హరీశ్‌రావు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. అధిక వర్షాలు పడి ఇప్పటికే పత్తి రైతులకు దిగుబడి తగ్గి నష్టం వచ్చిందని.. ఉన్న పత్తిని కొనక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరింత నష్టం చేస్తుందని తెలిపారు. పత్తి మద్దతు ధర 8వేల 100 ఉంటే ప్రభుత్వం కొనక దళారులకు రైతులు 5వేల 900 లకు అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం పత్తి రైతులకు క్వింటాలుకి 2వేల రూపాయలు నష్టం కలిగిస్తుందని అన్నారు.రాష్ట్రంలో 6లక్షల ఎకరాలు మొక్క జొన్న సాగు జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. మక్కలు మార్కెట్ లో పెట్టుకుని రైతులు పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే 30%- 40% వరకు రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర 2420.. దళారులకు అమ్ముకోవడం వల్ల క్వింటాలుకు 500 రూపాయలు నష్టం కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎకరానికి రైతులకు రూ. 10వేలు నష్టం వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సకాలంలో మక్కలు కొన్నామని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌లో మక్కలు చేతికి అందిన ఫలితం దక్కడం లేదని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపక్షాల మీద నోరు పారేసుకునుడే తప్ప రైతుల మీద పట్టింపు లేదని హరీశ్‌రావు విమర్శించారు. రెండు రైతుబంధులు ఇచ్చిండు... రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండని మండిపడ్డారు. సగం ఋణ మాఫీ చేసిండు.. సగం రుణ మాఫీ ఎగొట్టిండని అన్నారు. కౌలు రైతులకు రుణమాఫీ చేస్తా అని మాట తప్పిండని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఉండేదని.. ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 3గంటల వరకే కరెంట్ ఇస్తున్నాడని తెలిపారు. రైతులకు 11 గంటల కరెంట్ మాత్రమే ఇస్తుండని అన్నారు. తొందరపడి పంటలను దళారులకు అమ్ముకోవద్దని రైతులకు సూచించారు. వెంటనే పత్తి, మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# గిన్నిస్‌కెక్కిన అయోధ్య 'దీపోత్సవం'..

తొలి అక్షరం/అయోధ్య,అక్టోబర్ 19 :- దీపావళి పండుగ వేళ శ్రీరాముడు కొలువైన అయోధ్యలో దీపోత్సవం కన్నులపండువగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు 26 లక్షలకు పైగా దివ్వెలను వెలిగించారు. ఇంత భారీ మొత్తంలో దీపాలను వెలిగించడం భారీ జనసందోహంతో హారతి కార్యక్రమం నిర్వహించడం ద్వారా రెండు ప్రపంచ రికార్డులు ఈ పవిత్ర నగరానికి దాసోహమయ్యాయి. భక్తిపారవశ్యంతో చేపట్టిన ఈ మహత్తర ఘట్టాన్ని వీక్షించిన గిన్నిస్ బుక్ ప్రతినిధులు ఫిదా అయిపోయారు. మెగా దీపోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు యూపీ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గిన్నిస్ సర్టిఫికెట్లు అందజేశారు.చోటీ దివాలీని పురస్కరించుకొని.. సరయూ నది ఒడ్డున ఒడిశా పర్యాటక శాఖ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా దీపోత్సవాన్ని నిర్వహించింది. 2,6,17,215 దీపాలను వెలిగించారు. అంతేకాదు హారతి కార్యక్రమంలో భక్తులు అశేషంగా పాల్గొనడం కూడా గిన్నిస్ బుక్ రికార్డులో నమోదైంది.

# తెలుగు ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

భావించే దీపాన్ని ఆరాధించే పవిత్ర దినం అయిన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీకృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇంతకు ముందు లెక్క ఉండది.. అందరి లెక్కలు తేలుస్తాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పేదల వద్ద నివాస పత్రాలు ఉన్నా రాత్రికి రాత్రే కూల్చివేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు చెరువులోనే ఉందని.. ఆ ఇంటి జోలికి మాత్రం వెళ్లడం లేదన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్ చెరువులో ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ ఇళ్లు చెరువులోనే ఉన్నా వాటిని ముట్టుకోవడం లేదని.. కేవీపీ రామచంద్రరావు ఇంటి జోలికి కూడా వెళ్లడం లేదని.. పెద్ద ఇండ్ల అడ్రస్‌లు కూడా హైడ్రాకు తెలియదంటూ సెటైర్లు వేశారు. పేదల ఇళ్లు కూలిస్తే అడిగేవారే లేరని భావిస్తున్నారన్నారు. పెద్దల వద్ద డబ్బులు గుంజి బెదిరింపులకు దిగుతున్నారని.. రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రభుత్వ విధానాలే కారణమని మండిపడ్డారు.ఈ దిక్కుమాలిన ఆలోచనలు, విధానాలతోనే రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిపోయిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే సీఎం మొదట దెబ్బకొట్టింది రాజేంద్రనగర్ నియోజకవర్గాన్నేనన్నారు. 2023 కేబినెట్ భేటీలో 400 కిలోమీటర్ల మెట్రో మంజూరు చేశామని.. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్ వచ్చాక రద్దు చేశారని.. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఆ పని చేశారని విమర్శించారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారని.. భూములు చూపితే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డికి తాను బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపించాలని.. కంపెనీలు, భవనాలు నావేనని చెబుతూ రెండేళ్లుగా జల్లెడ పడుతున్నారన్నారు. గత దీపావళికి మంత్రి బాంబులేటి.. బాంబులు పేలుతాయని చెప్పారని.. మళ్లీ దీపావళి వచ్చిందంటూ చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామికవేత్తలకు గొడుగులు పట్టి తీసుకువెళ్లామని.. కాంగ్రెస్ పాలనలో పారిశ్రామివేత్తలకు తుపాకులు పెడుతున్నారని.. ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా దందాలు చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# తెలంగాణలో మళ్లీ వానలు..!

(మొదటి పేజీ తరువాయి)

విస్తరించి ఉందని.. దాని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.సోమ, మంగళవారాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఖమ్మం, కొత్తగూడెంలో వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

# నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రహిత జిల్లాలుగా మారుతాయని, వాటికీ మహర్ధశ పడుతుందన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమొందించాలని కేంద్రం పట్టుదలగా ఉందని ఆయన వివరించారు.'ఆపరేషన్ కగార్'తో సత్ఫలితాలు వస్తున్నాయని, ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. నక్సల్స్ ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. హింస ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమైందని ఆయన తెలిపారు. త్వరలోనే దేశంలో నక్సల్స్ రహిత జిల్లాలుగా మాతుతాయని ఆయన చెప్పారు. ఇంతకాలం నక్సలిజం కారణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశమంతా దీపావళి వేడుకలు జరుపుకుంటున్న సమయంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు చీకటి నుంచి వెలుగు వైపు అడుగులు పడుతున్నాయని అన్నారు. నక్సల్స్ కారణంగా ఆ ప్రాంతాల్లో రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదని ఆయన చెప్పారు. నక్సల్స్ రహిత జిల్లాలుగా మారడంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# వైసీపీపై పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలు ఓడించారని వ్యాఖ్యనించారు. వైసీపీ నాయకులు ప్రజల మధ్య విభేదాలు సృష్టించి అశాంతి రేకెత్తిస్తున్నారని ఆరోపించారు.

# పెద్దనాగారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిలో నందీశ్వరుడికి ఘనాభిషేకం

**ప్రధాన అర్చకులు ఉప్పోజ్ నవీన్‌కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు**

**నందీశ్వరుడు శివుడి వాహనుడు మాత్రమే కాదు, దైవదూత కూడా**

**నంది చెవిలో కోరికలు చెబితే శివుడికి చేరుతాయన్న భక్తుల నమ్మకం**

**సమస్యలు, ఆటంకాలు, చిక్కుల నివారణ కోసం అభిషేకం**

**విద్య, కార్యసిద్ధి కోసం ప్రార్థనబీ త్రయోదశి ప్రదోషకాలంలో ఆలయ ఆచారం**




**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 19:** నరసింహుల పేట మండల కేంద్రంలో పెద్దనాగారం: స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నందీశ్వరుడికి ప్రత్యేక ఘనాభిషేక కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పోజ్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ, నందీశ్వరుడు శివుడి వాహనుడిగా మాత్రమే కాకుండా ద్వారపాలకుడిగా కూడా ఆరాధించబడతాడన్నారు. భక్తుల కోరికలను పరమేశ్వరునికి చేరవేసే దైవదూతుడిగా ఆయనను భావిస్తారని వివరించారు. ఏ కోరిక అయినా నంది చెవిలో చెప్పుకుంటే అది శివునికి చేరుతుందనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందని ఆయన తెలిపారు. ఇంట్లో సమస్యలు, తెలియని ఆటంకాలు, మానసిక చికాకులు ఉన్నప్పుడే నందీశ్వరుడికి అభిషేకం చేయడం ద్వారా శుభఫలితాలు లభిస్తాయని అర్చకులు చెప్పారు. విద్య, కార్యసిద్ధి, విజయకాంక్షల కోసం కూడా భక్తులు నందీశ్వరుడిని ప్రార్థించే సంప్రదాయం ఉందని తెలిపారు. త్రయోదశి ప్రదోషకాలంలో సాయంత్రం ప్రత్యేక అభిషేకం చేసి కోరికలు మనసులో చెప్పుకుంటే పరమేశ్వర అనుగ్రహం లభిస్తుందని అన్నారు ఈ ప్రత్యేక అభిషేక కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు విశేషంగా పాల్గొని, నందీశ్వరుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# దీపావళి ఆనందం ప్రతి ఇంటిలో వెలిగాలి: యాదవ రెడ్డి

**చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు**

**"కాంతులతో పాటు బాధ్యత కూడా భాగం కావాలి"**

**చిన్నారుల టపాసుల్లో అప్రమత్తతకు పిలుపు**

**సఖ్యత, శాంతి, సంతోషమే పండుగ ఆత్మ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 19:** నెల్లికుదురు మండలం పార్తమ్మగూడెం గ్రామానికి చెందిన మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, దీపావళి సందర్భంగా సమీప గ్రామాల ప్రజలందరికీ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ కాంతుల పండుగ వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో నింపాలని ఆకాంక్షించారు. యాదవ రెడ్డి మాట్లాడుతూ, "దీపావళి మన కుటుంబాలను మాత్రమే కాదు, మన సంబంధాలను కూడా వెలిగించాలి. ఈ పండుగ వెలుగు మనసులలోని చీకట్లను తొలగించేలా ఉండాలి" అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, "టపాసులు పేల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి. జాగ్రత్తలు పాటిస్తేనే పండుగ నిజమైన ఆనందంగా మారుతుంది" అని సూచించారు. సామరస్యంతో, సంతోషంతో, పర్యావరణానికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల ఐక్యత పెరగాలని, పరస్పర సహకారం బలపడాలని ఆకాంక్షిస్తూ దీపోత్సవ శుభాకాంక్షలను ముగించారు.

# దశదినకర్మకి హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి వారి తాతమ్మ సుశీలమ్మ మృతి చెందగా చిత్రపటానికి పూలు వేసి ఆమె యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, నివాళులర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దంతి మాధవ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నెక్కొండ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి,పాలాయి శ్రీనివాస్ ,డాక్టర్ పులి అనిల్కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,పర్వతగిరిమాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ,తోకల శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి,మాదాటి శ్రీనివాస్, లావుద్యా తిరుమలేష్అనుముల శ్రీధర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి,కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష -రాముగుంటుపల్లి ప్రభాకర్ రావు మెట్టు నర్సింహా రెడ్డి వజ్రాల శేఖర్ రెడ్డి మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, బంజర్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు వనం యాకాంతమ్,ఈదునూరి ప్రభాకర్ ఎడ్ల సురేందర్ మాచర్ల శేషగిరి ఇండ్ల రవీందర్ దుడిమెట్ల రాజమౌళి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోరోజు ఖర్చు భరించి ఆదర్శంగా నిలిచిన సోమేశ్వరి చంద్రారెడ్డి 50 కిలోల బియ్యంతో తోడుగా నిలిచిన ఈర్య నాయక్


**పేద కుటుంబ ఆవేదనను తమదిగా భావించిన మాజీ సర్పంచ్**

**ఇల్లు లేని కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలన్న విజ్ఞప్తి**

**మానసిక సమస్యలతో బాధపడుతున్న కుమార్తె జీవితం కదిలించిన ఘటన**

**ప్రత్యక్షంగా వెళ్లి పరామర్శించిన ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ ఈర్య నాయక్**

**50 కేజీల బియ్యం అందజేత**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 19:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామాన్ని కదిలించిన దృశ్యానికి మానవత్వపు ముద్ర పడింది. గ్రామానికి చెందిన గొల్లపెల్లి ఎలంద్ర అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబం జీవనాధారాలు కోల్పోయే స్థితికి చేరుకుంది. ఆ కష్టాన్ని తమదిగా గుర్తించిన మాజీ సర్పంచ్ బోడగం సోమేశ్వరి చంద్రారెడ్డి అరుదైన ఉదారత ప్రదర్శించారు. మృతుని మూడోరోజు కార్యక్రమానికి అవసరమైన సర్వ ఖర్చును ఆమె స్వయంగా భరించడం గ్రామంలో చర్చనీయాంశమైంది. ఎలంద్ర కుటుంబానికి ఇల్లు కూడా లేకపోవడం, ఆర్థికంగా పూర్తిగా కుప్పకూలిపోయిన పరిస్థితి ఆమెను కలిచివేసింది. "ఇలాంటి కుటుంబానికి సహాయం చేయడం ఒక పదవికి చెందిన బాధ్యత కాదు, మనిషిగా మన హృదయపు ప్రతిస్పందన," అని ఆమె చెప్పిన మాటలు అక్కడున్న వారిని కదిలించాయి. ఎలంద్రకు నలుగురు ఆడపిల్లలు ఉన్నా, వారిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నారన్న విషయం మరింత ఆందోళన కలిగించింది. "అటువంటి కుటుంబాలను ప్రభుత్వం చేరోదూ చేయాలి. కనీసం ఇప్పుడు అయినా ఇల్లు ఇచ్చి బాగోగులు చూడాలి," అని సోమేశ్వరి చంద్రారెడ్డి ప్రభుత్వం, గ్రామ పెద్దలను ఉద్దేశించి విజ్ఞప్తి చేశారు. అంతలో మాజీ ఎంపీటీసీ ఈర్య నాయక్ సంఘటనపై స్పందించారు. గ్రామానికి చేరుకుని కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించి పరిస్థితిని అంచనా వేశారు. కుటుంబానికి ఎలాంటి ప్రభుత్వ సాయం అందలేదని గమనించిన వెంటనే, తన సొంత నిధులతో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈర్య నాయక్ సహకారం, సోమేశ్వరి చంద్రారెడ్డి సేవాభావం గ్రామ ప్రజల హృదయాలను తాకింది. ఎలంద్ర కుటుంబ సభ్యులు కన్నీటి కృతజ్ఞతలతో తమ సంబురాన్ని తెలియజేశారు. గ్రామస్తులు ఇద్దరు నాయకుల స్పందనను "మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం" నిలిచారు.

# ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు

- కవులు - రచయితలు - కళాకారులతో ఆత్మీయ సమ్మేళనం
- వృత్తిలో మార్పులు తీసుకురావాలి: రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ
- రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించాలి: సమ్మి గౌడ్
- సేవా సంస్థలు, కళాకారుల సన్మానం ఆకట్టుకుంది




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 19:** కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు 50 మంది పాల్గొని తాటి ఈత చెట్ల ఔన్నత్యం, కల్లుగీత వృత్తిలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రతిబింబిస్తూ పాటలు, కవితలు వినిపించారు. సభను మేకపోతుల వెంకటరమణ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో ఆధునీకరణ అవసరమని, ప్రభుత్వాలు ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో కోటి తాటి ఈత చెట్లు ఉండగా, దాదాపు ఐదు లక్షల కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రకృతి పానీయం కల్లు, నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదని, తాటి ఈత చెట్ల ద్వారా అనేక ఉత్పత్తులు తయారు చేయవచ్చని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు సంఘం కృషితో అనేక హక్కులు సాధించుకున్నామని గుర్తుచేశారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాదాల నివారణకు సేఫ్టీ కిట్లు వంటి సమస్యలను పరిష్కరించుకున్నామని వివరించారు. తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పదని, కళాకారులు కల్లుగీత కార్మికుల కష్టాలను పాటలు, కవిత్వం, రచనల ద్వారా సమాజానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్ మాట్లాడుతూ గౌడ సమాజం రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందుకు రావాలన్నారు. వృత్తి ప్రాధాన్యాన్ని గుర్తించి యువత ఆధునిక మార్గాల్లో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, వివిధ కుల సంఘాల రాష్ట్ర నాయకులు, కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# సుశీలమ్మ దశదిన కర్మకు హాజరైన చిన్న కొర్వోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని మహేశ్వర గార్డెన్లో నర్సంపేట పిసిసి నెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి వారి తాతమ్మ గంట సుశీలమ్మ దశదినకర్మకు హాజరైన చిన్నకోర్వుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్ గౌడ్, ఆత్మకూరు సారంగపాణి, భూక్య హరిలాల్,గుగులోతు శ్రీనివాసు, కూనుసోత్ శ్రీనివాస్, చింతల నవీన్, కొయ్యడ రాజు, కొండపల్లి వెంకట్ రెడ్డి, బానోతు మోహన్,బానోతు జగదీష్, గ్రామ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...




**తొలి అక్షరం/గణపురం/అక్టోబర్: 20:** లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గణపురం PACS మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి గారి నాయనమ్మ పోరెడ్డి సత్యమ్మ గారు పరమపదించగా నేడు వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారు పరామర్శించారు.... కార్యక్రమంలో గండ్ర వెంట మండల పార్టీ మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మెన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, దేవిశెట్టి రాంనర్సింహారావు, జక్కుల కొమురయ్య, మొగిలి శ్రీనివాస్, ఒద్దుల లక్ష్మారెడ్డి, జన్ను సుమన్, తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు


**- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం బోరబండ డివిజన్లో 314 315 316 బూతుల్లో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తప్పకుండా గెలుస్తుంది అని కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా గుణపాఠం వస్తుంది అని తెలిపినారు కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మాగంటి గోపీనాథ్ మంచితనము అభివృద్ధి టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తుంది అని తెలిపినారు ఈ కార్యక్రమంలో రామన్నపేట రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి రామన్నపేట పట్టణ అధ్యక్షులు సాయి చిట్యాల ఎంపీపీ కొలను వెంకన్న గౌడ్ సీనియర్ నాయకులు కొలను సతీష్ గౌడ్ పాల్గొన్నారు

# గత 4 సం.గా స్పందించని నెక్కొండ మండల విద్యుత్ ఏ.ఈ.

**- తృతిలో ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకున్న ట్రాక్టర్ డ్రైవర్**

**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సమీప ముదిగొండ గ్రామ పంట పొలాల్లో 11/కే.వి విద్యుత్తు తీగలు చేయి ఎత్తితే అందే అంత ఎత్తులో ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గత 4 సంవత్సరాలుగా సంబంధిత నెక్కొండ మండల విద్యుత్తు శాఖ అధికారులకు రైతు, హనుమాన్ల శంకర్ అటువైపు పంట పొలాల, సహా రైతులు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం తో వ్యవసాయ పొలంలో చదును చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్,తృటిలో ప్రాణాపాయ ప్రమా దంనుండి బయట పడ్డాడు. ట్రాక్టర్ పాక్షికంగా దగ్ధం కావడం జరిగింది. దీనిపై రైతులు తమ గోడును గ్రామంలోని ప్రముఖ లాయర్ రామకృష్ణ కుమార్ కి విన్నవించారు. వారు సంబంధిత అధికారితోఫోన్ లో మాట్లాడతూ... వివరించగా మండల ఏ.ఈ నిర్లక్ష్యపు సమాధానం విని వారు వాపోయారు. దీనిపై శాఖపరమైన చర్యలు తీసుకొనుటకు కోర్టు ద్వారా ఫిర్యాదు చేయడానికి వారు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి**





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** రామన్నపేట మండలం నీర్నెంల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (ఎన్ డి సి ఎం ఎస్) సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి ప్రారంభించినారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని చివరి గింజ వరకు ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని రైతులు వరి ధాన్యాన్ని అరబెట్టుకొని మాచర్ వచ్చే విధంగా చూసుకోవాలని తెలిపినారుఈ కార్యక్రమంలో ఏపిఎం జానీ క్లస్టర్ సిసి గోగు వెంకన్న గ్రామఎన్ డి సి ఎం ఎస్ ఇంచార్జ్కొత్త గణేష్కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహాగ్రామ పెద్దలు గ్రామ రైతులు ఆవుల సత్యనారాయణ ఆవుల నరసింహ ఆవుల భగవంతం చల్ల సత్య ప్రకాష్నోముల చిరంజీవి గోగు సత్యనారాయణ పాక నరసింహ ఆవుల అశోక్కుదారి. వెంకన్న సుర్వి .వెంకన్న శ్రీనివాస్ రెడ్డినాగటి గణేష్ ఆవుల మల్లేశం చిప్పలపల్లి కిష్టయ్య దాసరి శ్రవణ్ కుమార్ నాగటి మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ ఉపేంద్ర చారికి నివాళి



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:**రామన్నపేటలో విధి నిర్వహణలో భాగంగా వాహనాల తనిఖీ చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు కూరెళ్ళ ఉపేంద్ర చారి దశదినకర్మ సందర్భంగా సిపిఎం సిరిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించి కుటుంబానికి సంఘీభావం తెలపడం జరిగింది. సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, ఉపేంద్ర చారి తండ్రి శంకరాచారి, సోదరుడు సదానంద చారి, కూరెళ్ళ కుమార్, పున్న దత్తాద్రి, రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

**- బీఆర్ఎస్ నాయకుడు అందె మహేశ్వర్**



**తొలి అక్షరం/షాద్నగర్, అక్టోబర్ 19:** బీసీ రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బందులో పాల్గొనడం విడ్డూరంగా, ఒక విధంగా చెప్పాలి అంటే సిగ్గుగా ఉంది, బీసీలను ఇంకెన్ని రోజులు ఆడుకుంటారని, ప్రజలు ఓటర్లు వింతగా చూస్తున్నారు, బీసీలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ, స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేస్తున్నా ఏదైనా పార్టీ ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ ఎందుకంటే బీసీలకు 42% రిజర్వేషన్ అని చెప్పి అది కోర్ట్ లో చెల్లదని తెలిసిన, మేము ఇచ్చే ఉద్దేశం ఉన్న, కోర్టు తిరస్కరించిందని చెప్పడానికి బీసీలను వాడుకున్నారు, ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలు ఐక్యం అయ్యి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి, బీసీల మీద అంత ప్రేమ ఉంటే రేవంత్ రెడ్డి ఎందుకని వాళ్ల మంత్రివర్గంలో గాని మిగతా శాఖలో గాని ఎందుకని బీసీలు అత్యధికులు లేరు, ఉన్న బీసీలు తక్కువ స్థానాలకు పరిమితమయ్యారు,బీసీ లందరూ ఐక్యం అయ్యే సందర్భం వచ్చింది, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బీసీలను ప్రేమ ఉన్నట్టు నాటకాలు ఆడటం మానుకోవాలి, తెలంగాణ ప్రజ లు అంత అమాయకులు కాదు కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి విషయాన్ని గమని స్తున్నారు, ప్రతి విషయాన్ని తెలుసుకుంటున్నారు అతి తొందరలోనే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చింది.

## దిశా కమిటీలో ఇనుగుర్తి ముద్దుబిడ్డ గుజ్జునూరి బాబురావు

- గ్రామ కీర్తిని ఢిల్లీ దాకా తీసుకెళ్లిన స్థానిక నాయకత్వం!
- 'దిశా' పర్యవేక్షణలో కీలక పాత్ర: ఎంపీ బలరాం నాయక్ చైర్మన్గా గెజిటెడ్ హోదాలో నియామకం
- "ఈ అవకాశం ఊరి రుణం తీర్చుకునేందుకు దక్కింది"
- తొలి అక్షరం రిపోర్టర్తో బాబురావు ఉద్వేగం
- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కేంద్ర పథకాల అమలుకు కొత్త దిశ
- (తొలి అక్షరం ఎక్స్క్లూజివ్, ఇనుగుర్తి నుండి)



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 19:** మహబూబాబాద్ జిల్లా రాజకీయ, అభివృద్ధి పటంలో ఇనుగుర్తి గ్రామం పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. జిల్లా అభివృద్ధి పథకాల సమన్వయం మరియు పర్యవేక్షణకు ఉద్దేశించిన అత్యున్నత స్థాయి దిశా కమిటీ సభ్యుడిగా తమ గ్రామానికి చెందిన గుజ్జునూరి బాబురావు గారు ఎంపికవడంపై గ్రామస్తులు సంబరాలు చేసుకుంటున్నారు. మహబూబాబాద్ గౌరవ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) బలరాం నాయక్ చైర్మన్గా వ్యవహరించే ఈ ప్రతిష్ఠాత్మక కమిటీలో, ఎస్.సి. (షెడ్యూల్ కులాల) కేటగిరీ నుంచి గుజ్జునూరి బాబురావు గారిని సభ్యుడిగా నియమిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకం ద్వారా బాబురావు గారు జిల్లా పరిపాలనా వ్యవస్థలో గెజిటెడ్ హోదాను పొందారు. **బాబురావు ఉద్వేగభరిత వ్యాఖ్యలు:** దిశా కమిటీ సభ్యుడిగా ఎంపికైన శుభ సందర్భాన 'తొలి అక్షరం' రిపోర్టర్తో గుజ్జునూరి బాబురావు ప్రత్యేకంగా, ఉద్వేగంతో మాట్లాడారు. "ఇది కేవలం నా వ్యక్తిగత విజయం కాదు, మా ఇనుగుర్తి గ్రామ ప్రతిష్ఠ! ఈ అవకాశం ఊరి రుణం తీర్చుకునేందుకు, పల్లె సమస్యలను జిల్లా వేదికపై సగర్వంగా వినిపించేందుకు దక్కింది. మా ఎంపీ బలరాం నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాలు వంద శాతం ప్రజలకు చేరేలా, ముఖ్యంగా మౌలిక వసతులు (రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం) మెరుగుదలపై దృష్టి పెడతాను. నిజమైన అభివృద్ధి విప్లవం మా ఇనుగుర్తి నుంచే మొదలవుతుంది" అని ఆయన గళం విప్పారు. **పాలనా యంత్రాంగంలో కీలక పాత్ర:** జిల్లా కలెక్టర్ మరియు దిశా కమిటీ మెంబర్ సెక్రటరీ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ గారి పర్యవేక్షణలో ఈ కమిటీ పనిచేస్తుంది. బాబురావు ఎంపికతో ఇనుగుర్తి గ్రామానికి, చుట్టుపక్కల ప్రాంతాలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలు పాలనా యంత్రాంగానికి నేరుగా చేరుతాయి. కేంద్ర, రాష్ట్ర పథకాలైన ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి వాటి అమలుపై ఆయన పర్యవేక్షణ ఉంటుంది.

## విద్యుత్ సమస్యలకు తెరదించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- మాజీ కౌన్సిలర్ చేగురి రాజేందర్ రెడ్డి
- హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 19:** షాద్నగర్ పట్టణ పరిధిలోని 4వ వార్డులో రాంనగర్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కారమయ్యాయి. స్థానికుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణమే స్పందించి కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం చర్యలు చేపట్టారు. అధికారుల సహకారంతో స్తంభాల ఏర్పాటును పూర్తి చేసి, త్వరలో విద్యుత్ సరఫరా ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ నివాసులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో రోజులుగా మేం ఎదుర్కొంటున్న విద్యుత్ ఇబ్బందులను త్వరితగతిన స్పందించి ఎమ్మెల్యే పరిష్కరించారు. ఇలాంటి ప్రజా సేవా తత్వం నిజంగా ఆదర్శమని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కాలనీ చేగురి మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, విజయ రెడ్డి, గుగ్గిల రవికుమార్, శేఖర్ గౌడ్ మూల్సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన ధనావత్ శంకర్ నాయక్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆదివారం రోజు జిల్లా డీసీసీ ఆఫీసులో ఏఐసిసి పరిశీకులు శరత్ రౌత్ కి,ఎమ్మెల్యే మట్ట నాగ రాగమయికి,రంగనాథ్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. తదనంతరం మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాల నుండి పని చేస్తున్నాని నేను గతంలో జడ్పీటీసీ, సర్పంచ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా మరియు యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులుగా ప్రస్తుతం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేస్తున్నాని తెలిపారు. నాకు డీసీసీ అధ్యక్షులుగా అవకాశం ఇస్తే రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడానికి మరియు త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో అత్యధికంగా పార్టీ జడ్పీటీసీ,ఎంపిటిసి,సర్పంచ్ లు గెలిపియడానికి మరియు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెండవసారి అధికారంలోకి రావడానికి కృషీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్,ధ్యాప కృష్ణ రెడ్డీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి కోలుకొండ యాదగిరి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,నాయకులు నూనెముంతుల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



## షాద్నగర్ బస్టాండ్ వద్ద ప్రశాంతంగా బీసీ బంద్ విజయవంతం






**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 19:** తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు షాద్నగర్ బస్టాండ్ పరిధిలో నిన్న నిర్వహించిన బీసీ బంద్ పార్టీలకు అతీతంగా అన్ని సంఘాల కలిసిన మార్గంలో విజయవంతంగా జరిగింది. ర్యాలీలు, సమావేశాలు, సదలింపు చర్యలతో ఘనంగా ముగిసింది అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్, బీసీ మహాసభ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, తెలంగాణ బీసీ మహాసభ యువత అధ్యక్షులు, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్ మరియు షాద్నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సంఘీభావంతో పాల్గొన్నందుకు అన్ని పార్టీలు, సంఘాలు వందనం చేశారు. శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...బీసీలు తెలంగాణలో అత్యధిక జనాభాను కలిగివున్నప్పటికీ,వారి హక్కులు తరలిపోసబడుతున్నాయి. ఈ బంద్ ద్వారా ప్రభుత్వానికి బలమైన సందేశం పంపగలిగిందని పేర్కొన్నారు. బీసీ మహాసభ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ పరిచయంగా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే మరియు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అన్ని కుల సంఘాలతో కలిసి పోరాడాలి. 42 శాతం రిజర్వేషన్ మన హక్కు దాన్ని సాధించే వరకు పోరాటం నిలిచిందని, అంటూ ఒక నిర్ధారిత సంకల్పాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ సమాజం బీసీల హక్కుల కోసం ఎల్లప్పుడూ ముందుంటుంది. ఈ బంద్ విజయవంతం కావడం మన ఐక్యతకు చిహ్నం. ప్రభుత్వం తక్షణమే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. షాద్నగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంగా వెంకటేష్ పేర్కొన్నారు,లోకల్ బాడీల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు కాకపోతే మరిన్ని పోరాటాలు చేయాల్సి వస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ల మద్దతు సంతోషకరమని చెప్పారు. ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, డా. అంబేద్కర్ వంటి మహనీయులయొక్క ఆశయాలను స్మరించుకుని, బీసీల ఐక్యతను రక్షిస్తూ నిరంతరంగా పోరాడేందుకు సంకల్పించారు. సభలో పాల్గొన్న ఇతర విజయవంతమైన నేతలు, సంస్థల ప్రతినిధులు బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం గురించి మాట్లాడారు. ప్రదర్శన శాంతియుతంగా ముగిసింది. ర్యాలీతో కార్యక్రమానికి ముగింపు సంభ్రమం కలిగింది. నిర్వాహకులు ఈ కార్యాచరణ తెలంగాణలో బీసీల పోరాటానికి మరింత శక్తిని జతచేస్తుందని అభిప్రాయపడ్డారు.

## అఖిలపక్షం బందు విజయవంతం





**తొలి అక్షరం:వలిగొండ, అక్టోబర్,, 19:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగినఅఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బంధు విజయవంతం బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు ,విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినారు బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బిఎస్పి మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, మాజీ ఎంపీపీ నూతి రమేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు బాలా చారి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ లింగం, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు నానాం చర్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి,శేర్క శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్, బాతరాజు బాలరాజు, సిపిఎం మండల నాయకులు గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, సిపిఐ నాయకులు బోడ సుదర్శన్, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, బీసీ సంఘం నాయకులు దిలీప్, మేర సంఘం అధ్యక్షులు సోమేష్, బిఎస్పి చేకూరి అజయ్, జువ్వ గోని శంకరయ్య, మస్కు నరసింహ, తదితరులు పాల్గొన్నారు..



# దీపావళి సురక్షితంగా జరుపుకుందాం: ఆర్కే మెడికల్ రమేష్ సూచన

- చిన్ననాగరం ప్రజలకు ఉత్సాహభరిత శుభాకాంక్షలు
- పండుగ సందడి కంటే పిల్లల భద్రత ముఖ్యం
- పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు- ప్రమాదాలకు అడ్డుకట్ట
- "అనర్థం జరిగిన తర్వాత బాధపడక ముందే అప్రమత్తం": రమేష్ సూచన



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 19:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్ననాగరం గ్రామానికి చెందిన ఆర్కే మెడికల్ షాప్ అధినేత మునిగంటి రమేష్ గ్రామస్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ విలేకరులతో మాట్లాడారు."దీపావళి పండుగ అనగానే పిల్లల్లో ఉత్సాహం ఎక్కువగా ఉంటుంది. కానీ ఆ ఆనందం ప్రమాదంలోకి మారకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు ఒంటరిగా ఉండకూడదు. మన కళ్ల ముందే వారు వ్యవహరించాలి. వాళ్లకు ఏదైనా విపరీతం జరిగితే మనం చూసుకుంటూ ఏం చేయలేని పరిస్థితి వస్తుంది. ముందుగానే జాగ్రత్త పడితేనే పండుగ సంతోషంగా సాగుతుంది" అని రమేష్ వివరించారు.గ్రామ ప్రజలందరూ సురక్షితమైన దీపావళిని సందడి మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# సాక్షి ఎడిటర్,జర్నలిస్టులపై కేసులు తక్షణమే ఎత్తివేయాలి

- టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ డిమాండ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:**'సాక్షి' దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి,ఇతర జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు,జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ"వార్త రాయడం జర్నలిస్టు ప్రాథమిక బాధ్యత. వార్తలో పేర్కొన్న అంశాలపై దర్యాప్తు చేసి నిజానిజాలు తెలుసుకోవాలి కానీ,జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని పేర్కొన్నారు.జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని, మీడియాకు రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియుద్దిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖదీర్, కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# టి.ఆర్.కే.ఎస్ జిల్లా కార్యవర్గానికి నియామక పత్రాల అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 19:** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టి.ఆర్.కే.ఎస్) జిల్లా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు భువనగిరి పట్టణంలోని ఎస్.ఎల్.ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంతి రావు అధ్యక్షత వహించగా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,కోశాధికారి ఆమంచి రాజలింగము,ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశము, రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య,వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్,యువత విభాగం అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య,రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా దరిపల్లి ప్రవీణ్ కుమార్,కోశాధికారిగా తాడూరి ఆంజనేయులు (డిసిఎం)నియమితులయ్యారు.అలాగే గౌరవాధ్యక్షులు వంగూరి రాజు,గౌరవ సలహాదారు పోరండ్ల లింగయ్య,ఉపాధ్యక్షులు దొమ్మాటి మహేష్,బోనంకూర మల్లేష్, దేవరప్పల మల్లేష్,గంగదారి పరమేశ్వర్,చేతరాశి అంజయ్య, చిన్నగారి బలరాం,కార్యదర్శులు గుమ్మడవెల్లి రమేష్,ఎలగందుల నాగరాజు,జివిలేకపల్లి విఠనస్వామి,తాడూరు బాల శంకర్,తాడూరి రాజ్ కుమార్, తాడూరి గణేష్,సహాయ కార్యదర్శులు అల్లాదుర్గం రమేష్,శనగారపు పాండు, నాగపురి పుల్లయ్య,చిలువేరు శంకర్,బొడ్డుపల్లి సైదులు,ప్రచార కార్యదర్శి గుమ్మడవెల్లి భాస్కర్, ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరి సత్యం,యువత విభాగం అధ్యక్షులు జివిలేకపల్లి వెంకటేష్, వృత్తిదారుల విభాగం అధ్యక్షులు చిన్నగారి కృష్ణ,లీగల్ సెల్ విభాగం అధ్యక్షులు తాడూరి బాల మల్లయ్య,రాజకీయ విభాగం అధ్యక్షులు మారుపాకల బిక్షపతి, కార్యవర్గ సభ్యులు శనిగారం నరసింహాలకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నడికుడ అశోక్ ఎల్‌బీ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు, రాధారపు బిక్షపతి నల్గొండ జిల్లా కన్వీనర్,రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగదారి జంగయ్య, ఉప్పలయ్య, గంగాధర్ సాగర్,ఆరూరి బాల నరసయ్య,నాగాయపల్లి శివరాములు మరియు అనేక మంది కులస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈడబ్ల్యూఎస్‌పై దుష్ప్రచారాన్ని ఆపాలి

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకై ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా ఓసి జేఏసీ
- పాల్గొన్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:**దేశవ్యాప్తంగా ఏళ్ల తరబడి పోరాడిసాధించుకున్న రాజ్యాంగ బద్ధమైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం, కొన్ని దుష్టశక్తులు అసత్య ప్రచారాలు చేస్తూ,ఆయా కులాల్లోని ప్రజలను మభ్యపెడుతూ చేస్తున్న కుట్రలను సాగనివ్వబోమని,సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓసి జేఏసీ జిల్లా స్థాయి సదస్సులో తాటిపల్లి రవీందర్ అన్నారు.ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో అగ్రకుల పేదల ఉమ్మడి జిల్లా స్థాయి సదస్సు ఆదివారం బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ స్థల దాత, ఆలయ ధర్మకర్త, తాటిపల్లి రవీందర్ గుప్త మాట్లాడుతూ,రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి, కమ్మ కులాల ప్రజలతో సుమారు 500 మంది సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రధానంగా ఆదివారం రోజు జరుగుతున్న రాజకీయ పరిణామాలు విద్య,వైద్యం రంగాలలో నిరుపేద అగ్రవర్ణాల కులాల పిల్లలందరికీ కూడా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని ఆ జనాభా 20% మించింది కనుక 20% రిజర్వేషన్లు మా యొక్క కమ్యూనిటీని కలిపి రిజర్వేషన్ కేటాయించాలని మేము ఎవరికి వ్యతిరేకం కాదని,ఎవరికి అనుకూలం కూడా కాదన్నారు. మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్ కల్పించాలని మాకు ఉన్న డిమాండ్స్ నెరవేర్చుకోవడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓసీలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ కోటాను గనుక సరిగా అమలు చేయకపోతే ఉద్యమం చేస్తామని అన్నారు. సింగిరికొండ మాధవ శంకర్ మాట్లాడుతూ అగ్రవర్ణ పేద విద్యార్థులకు విద్యా,ఉద్యోగ, వైద్య రంగాలలో 20% రిజర్వేషన్లు పెంచాలన్నారు.మేమెంతో మాకంతా నినాదంతో డిసెంబర్లో నిర్వహించబోయే సదస్సుకు ఆర్యవైశ్య కులస్తులను చైతన్య పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గుండా ప్రభాకర్ గుప్త,అరవింద్ బాబు,ఓమా ముక్తేశ్వర్ గుప్త,వంగపల్లి అంజయ్య గుప్తా,పూర్ణ సంతోష్ గుప్త,చిట్టిమల్ల శ్రీనివాస్ గుప్త, రాజన్న గుప్త,బజ్జూరి శ్రావణ్, తోట బాల భాస్కర్ గుప్త,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,డిటి రెడ్డి,ప్రకాష్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి,నమస్తే జ్యోతి తెలంగాణ డైలీ దినపత్రిక ఎడిటర్ చల్ల రాజిరెడ్డి,పోలాడి రామారావు,ఓసి సామాజిక సంక్షేమ సంఘాల రాష్ట్ర కన్వీనర్ గోపు జయపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి... యువజన సంఘాలను పటిష్టపరచాలి

- రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిప్పలపల్లి అవిలయ్య



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపల్లి అవిలయ్య హాజరై మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘాలను పటిష్టపరిచాలని సంఘాల్లో సభ్యులను సభ్యత్వం ద్వారా చేర్చుకుని గ్రామ, మండల, జిల్లా స్థాయి సభ్యులను ముఖ్యపాత్ర పోషించే విధంగా తయారు చేయాలని, మన సంఘం 1977 వ సంవత్సరంలో 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ తో గుర్తింపబడి ఆమోదించబడినదని,తెలంగాణ రాష్ట్ర లో ఈ నెంబర్ పై వేరే సంఘాలకు హక్కు లేదని, ఏ సంఘాలైనా ఈ రిజిస్ట్రేషన్ నెంబర్ వాడినట్లయితే చట్టపరంగా చర్యలకు బాధ్యులవుతా రని, స%శీ%ఘ కార్యకర్తలకు చైతన్య సదస్సులు ఏర్పాటు చేయాలని,అదే స్ఫూర్తితో సంఘాలను పటిష్టం చేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు,,సంఘ మనుగడకు దోహదపడాలన్నారు ఈ దేశానికి దిశా, నిర్దేశం,దిక్సూచి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లి, ప్రజా చైతన్యం కలిగించాలని, మహనీయుల ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలని, సమన్వయంతో పనిచేయాలని సంఘ నిర్మాణంలో జిల్లా శాఖలదే ముఖ్యపాత్ర అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల అరుణ్ కుమార్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిట్యాల బాబు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పట్ల వీరన్న, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మల్లిగారి హరి ప్రసాద్, హనుమకొండ జిల్లా ట్రెజరర్ కలకోట్ల ప్రతాప్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏనుట్ల రవీందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలోని అంబేద్కర్ యవజన సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరైనారు

# సుమన్ టీవీ బిల్డర్స్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** హైదరాబాద్ హైటెక్ సిటీ నోవేటెల్ లో సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిల్డర్స్ అవార్డ్స్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు బిల్డర్స్ కంపెనీలకు బీర్ల అయిలయ్య అవార్డ్స్ అందజేశారు.




# బీసీలలో ఐకమత్యం రావాలి... చైతన్యం కావాలి

- ముదిరాజ్ సంఘం తాలుక యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 19:** షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ బంధు సంఘీభావంగా మన హక్కులు మన రాజ్యాధికార దిశగా మేమెంతో మాకంత అనే నినాదంతో బీసీల ఐక్యమత్యంతో రాబోవు కాలంలో ఒక దిక్సూచిగా బీసీలు చైతన్యం కావాలని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు చెట్ల జంగయ్య నల్లమోని బిక్షపతి , జనరల్ సెక్రెటరీ పూజారి మల్లేష్ ముదిరాజ్, జ సెక్రెటరీ రమేష్, గౌరవ సభ్యులు పిట్టల అంజయ్య యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్ , కూతల వేణుగోపాల్, కోశాధికారి కొండ యాదయ్య, లీగల్ అడ్వైజర్ గుంటి శంకర్ చెక్కల శ్రీనివాస్ మూర్తి, శ్రీశైలం మన పట్టి ప్రదీప్ కుమార్,అజయ్ కార్తీక్, మరియు, బీసీ నాయకులు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మండల పార్టీ ఎన్నిక

- శ్రీ సాయి కృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ జనరల్ సెక్రటరీగా మైఖేల్



**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 19:** నరసింహుల పేట.ఉమ్మడి మండలం ట్రస్మా మండల బాడీని ఎన్నుకోవడం జరిగింది ఈ బాడీలో నరసింహుల పేట మండల కేంద్రంలోశ్రీ సాయి కృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ మైఖేల్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికకు సహకరించిన వివిధ స్కూలు యజమాన్యాలకు సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ప్రైవేట్ స్కూల్లో చదువుతున్న పిల్లలకు ఎల్లవేళలా అన్ని సౌకర్యాలు అందించి వాళ్ళ విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్లో కరస్పాండెంట్లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# 1992-1993 తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-1993 బ్యాచ్ కు చెందిన తేరాల గ్రామస్తుడు పంజాల సత్యనారాయణ గౌడ్ యువ వయస్సులోనే పదేళ్లపాటు తేరాల గ్రామ సర్పంచిగా సేవలందించి,గ్రామ అభివృద్ధికి కీలకంగా కృషి చేశారు.ఆయన ఇటీవల అనారోగ్యం కారణంగా ఆస్మాత్తుగా మరణించారు. ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.వారి భవిష్యత్తు మరియు కుటుంబ ఆర్థిక అవసరాల దృష్ట్యా,1992-1993 బ్యాచ్ స్నేహితులు కలిసి ఆదివారం రోజు రూ. 50,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,మామిడి ఇంద్రారెడ్డి,గుండ్ల బిక్షపతి,కట్టెకోల శ్రీను,పాశం అనంత రెడ్డి,బండారు సత్యనారాయణ,మామిడి సాంబారెడ్డి,వాకిటి వెంకటరెడ్డి,ఎండి కలీంమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** భారతదేశ అత్యున్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గావాయ్ పై దాడికి నిరసనగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం కొరకు సమాలోచన చేయడానికి వరంగల్ నగరంలో జరుగుతున్న ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎంఆర్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ,సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,సుంచు ప్రేమ్ మాదిగ,ఎర్ర శంకర్ మాదిగ, చీమకాండ్ల శ్రీనివాస్ మాదిగ, ప్రభాకర్ మాదిగ,బోయ నరేష్ మాదిగ,తదితరులు హాజరు అయ్యారు.


## ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రతికంఠం పూర్ణచందర్ రాజు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటిసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు ఆదివారం రోజు మౌలాలి కమ్యూనిటీ హాల్లో జరిగిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఎన్నికల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.వీరి సేవలను గుర్తించి వీరిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ప్రతినిధులు ఎన్నుకున్నారు.తెజస అధ్యక్షులు ప్రొ.కోదండరాం వీరిచే ప్రమాణస్వీకారం చేయించారు.వీరు వివిధ సంఘాల్లో క్రియాశీల పదవులు నిర్వహిస్తున్నారు.వీరి ఎన్నిక పట్ల సీనియర్ సీటీజన్ సభ్యులు పర్కాల నర్సయ్య,జెట్ట యాదగిరి, సుల్తాన్ పురుషోత్తం,యాస పద్మారెడ్డి,మాద నర్సయ్య, జక్కుల ప్రభాకర్,తదితరులు హర్షం ప్రకటించారు.

## ల్యాండ్ సర్వే శిక్షణ పూర్తి చేసి లైసెన్సు అందుకున్న ఆత్మకూరు(ఎం)వాసులు





GOVERNMENT OF TELANGANA
Commissioner of Survey, Settlement and Land Records
Survey Bhavan, Narayanguda, Hyderabad – 500 029.

Ref. No. G1/618 /2025 Dated: 19-10-2025

License to practice as Surveyor

LICENSE No.YB – 99/2025

In terms of Telangana Licensed Surveyors (Licensing and Regulation) Revised Rules 2025, Sri.Thondala Nagaraju S/o Thondala Yadaiah Address: H.No.2-54 Vinayaka Nagar, Athmakur Village Athmakur Mandal is hereby accorded a License to practice as Surveyor in Yadadri Bhuvanagiri District. This License is valid for a period of 2 years from the date of issue /renewal.

Commissioner & Director, Dept. of Survey Settlement and Land Records, Telangana, Hyderabad.

RENEWALS:

| Sl. No | Proceedings No. & Date | Period | Signature & Stamp | Sl. No | Proceedings No. & Date | Period | Signature & Stamp |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** గత కొన్ని రోజులుగా ప్రభుత్వం నిర్వహించిన ల్యాండ్ సర్వే శిక్షణలో పాల్గొని, వ్రాత మరియు ప్రాక్టికల్ పరీక్షల్లో విజయం సాధించి,ఆదివారం రోజు శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు అధికారుల చేతులమీదుగా లైసెన్సులు అందుకున్న మన ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన తొండల నాగరాజు గౌడ్,నాగం మధు, అహ్మద్ మహ్మద్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు.మీ భవిష్యత్తు మరింత ఉత్తమంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నానని ఆత్మకూరు(ఎం) తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ అన్నారు.

# కమ్యూనిస్టులు పురోగమన శక్తులు

**అసమానతలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలి**

**విశ్వ మానవాళిలో మహోన్నతమైన సిద్ధాంతం కమ్యూనిజం**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**రామన్నపేటలో ఘనంగా యువ కమ్యూనిస్టుల సమ్మేళనం**








**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** దేశంలో పెట్టుబడిదారీ విధానం వలన ప్రజల్లో అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజలకు కనీస అవసరాలు కల్పించాలని పాలక విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలో యువ కమ్యూనిస్టుల సమ్మేళనం జరిగింది. సమ్మేళనం ప్రారంభానికి ముందు రామన్నపేటలో యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అమరవీరులకు నివాళు లర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని వీరభద్రం ప్రారంభ సూచికంగా పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు పురోగమిశక్తులుగా అవతరిస్తున్నారని శ్రీలంక వంటి పరిణామాలే నిదర్శనం అని అన్నారు. ప్రజలకు విద్య వైద్యం కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని ఎన్నికల్లో గెలవడం కోసం అమలు కానీ ఆచరణ లేని హామీలిచ్చి గెలిచాక ప్రజల్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి ప్రజా వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్నాయని తెలిపారు. నాటునుండి నేటి వరకు ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయం చేసి పోరాటం జరుగుతున్నది కమ్యూనిస్టులే అని బిజెపికి ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదని స్వాతంత్ర దిమానికి ద్రోహం చేసి నేడు మేము దేశభక్తులు అని అబద్ధ ప్రచారం చేస్తున్న ఆర్ఎస్ఎస్ ను యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అంతరాలు అసమానతలపై యువ కమ్యూనిస్టులు సంఘటితంగా పోరాడాలని అన్నారు. **యువత ప్రశ్నించకుండా సమాజం ముందుకెళ్లదు: ఎండి జహంగీర్** దోపిడి వ్యవస్థ పై యువత ప్రశ్నించకుండా పోరాడకుండా ఉంటే సమాజం తీరోగములలో ఉంటుందని అలాంటి వ్యవస్థను కూల్చేందుకు యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మనువాదం మతోన్మాదం పేరుతో బిజెపి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని అది సామాజిక న్యాయానికి సమానత్వానికి వ్యతిరేకం అని అన్నారు. రిజర్వేషన్ల అంశంలో అది తేలిపోయిందని స్పష్టం చేశారు. యువత మతఉన్మాదానికి మారకద్రవ్యాలకు దూరంగా ఉంటూ విశ్వమానవాళిలో ఉన్నతమైన సిద్ధాంతం మార్క్సిజన్ అవగాహన చేసుకోవాలని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించేందుకు, గ్రామాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగి సోములు, నాగటి ఉపేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, మీర్ కాజా అలీ, భావండ్లపల్లి బాలరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు గంటపాక శివకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- **జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య**




**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గొల్లకురుమల, గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడబోయిన లింగయ్య హాజరై మాట్లాడుతూ మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెలకు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు నటుల మందు పంపిణీ జరిగిందని, గత రెండు సంవత్సరాలుగా నటుల మందు పంపిణీ చేయకుండా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు, స్థానిక వెటర్నరీ హాస్పిటల్ లో సరైన మందులు లేక మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు, గ్రామాలలో సరైన వెటర్నరీ సిబ్బంది లేక మూగజీవాలకు సరైన వైద్యం అందక మూగజీవాలు చనిపోతున్నాయని, మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు, గొల్లకురుమలు దేశ సంపదను పెంచడంలో ప్రత్యక్షంగాను,పరోక్షంగానూ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, మాంస ఉత్పత్తుల్లో, భూసారము పెంచడంలో గొర్రెల మేకల పెంపకం దారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా రెండు లక్ష రూపాయలు నగదు బదిలీ చేస్తానని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఆయన మండిపడ్డారు, ప్రమాదంలో చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగజీవాలకు సరిపడు మందులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ ఎల్ ఎం స్కీం ద్వారా గొల్లకురుమలకు ఎలాంటి షరతులు లేకుండా లబ్ధి చేకూర్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హక్కులకై గొల్లకురుమలు వృత్తిదారులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, రాజులపాటి సూరయ్య, జక్క రవి, పేర్ల రాజకుమార్, నాంచారి కుమారస్వామి, బుస రాజు, జక్క వెంకన్న, బోయిని నాగరాజు, గజ్జి కుమారి, గాదం సమ్మయ్య, నాన్నబోయిన కొమురయ్య పాల్గొన్నారు.

# బీసీలకు ఓసీ నేత నవీన్ రావు పవర్ ఫుల్ వార్నింగ్!

- **"మీరు రారా? భవిష్యత్తు గాలిపాలు" ప్రభుత్వాలను, బీసీ నేతలను కదిలించిన అల్టిమేటం.**
- **"27 వేల మందిలో వచ్చింది 50 మందేనా? ఇది పోరాటమా?"**
- **"ముందుకు రండి! లేకపోతే ఇతరులే తలదన్నుతారు**
- **"పార్టీలు తాత్కాలికంబీ బీసీ యజమానితనమే శాశ్వతం**
- **"ఉద్యమం కావాలంటే 40 వేల మంది రోడ్డెక్కాలి"**
- **పార్లమెంట్ బిల్లుతోనే రిజర్వేషన్లు వాస్తవం**
- **తమిళనాడు సవరణే మార్గం: రాజ్యాంగ మార్పులతోనే లబ్ధి**
- **బీసీ గైర్హాజరీపై నవీన్ రావ్ అసహనంబీ ఇతర నేతల సంఘీభావం.**
- **"నా విజయం కేవలం బీసీ ఓట్ల వల్లే": నవీన్ రావ్ కృతజ్ఞతా**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 19:** నెల్లికుదురు మండలంలో జరిగిన బీసీ బంద్ సమావేశంలో మునిగడవేడు గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ రావ్ చేసిన సుడిగాలి ప్రసంగం సభను ఉద్రూతలూగించింది. నవీన్ రావ్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, "నేను ఓసీనే. కానీ నా రాజకీయ ఎదుగుదలకు కారణం బీసీల విశ్వాసమే. అందుకే ఈ పోరాట వేదికపై నిలబడటం నా బాధ్యత" అని ప్రకటించారు. ఈ మాటలపై సభలో చప్పట్లు హోరెత్తాయి.పోరాటంలో బీసీల గైర్హాజరును ప్రశ్నిస్తూ, "ఇక్కడ ఎస్సీ, ఎస్టీ, ఓసీ-వర్గాలు సంఘీభావం తెలపడానికి వచ్చారు, కానీ పోరాడవలసిన బీసీలు ఎక్కడ? మీ హక్కుల కోసం మీరు ముందు రాకపోతేమిగతావారే మీ అవకాశాలను తలదన్నుతారు" అని సందేహిస్తూ ప్రజలను వెంటనే రంగంలోకి రావాలని కోరారు. "ఈ మండలంలో బీసీ జనాభా 27 వేలకు పైగా ఉంది. కానీ నేడు వచ్చింది కేవలం 50 మందేనా? ఒక్కసారి రోడ్డెక్కితేనే ప్రభుత్వాలకు వణుకు పుడుతుంది" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీల గురించి పలుకుతూ ఆయన ఇలా చెప్పారు: "పార్టీలు తాత్కాలికం. మన హక్కుల ఏజెండానే శాశ్వతం కావాలి. 50% రిజర్వేషన్ కావాలంటే పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా మాత్రమే సాధ్యం." ఇందుకు తమిళనాడు ఉదాహరణ ఇచ్చారు: "అక్కడ రాజ్యాంగ సవరణ జరిగిందిబీ అది మాత్రమే నిజమైన, శాశ్వత లబ్ధిని తేల్చింది" అని వివరించారు.తన రాజకీయ విజయంపై ఆయన స్పష్టం చేశారు: "నేను గెలిచినది నా కుల ఓట్ల వల్ల కాదుబీసీల ఓట్ల వల్లేనని అంగీకరిస్తాను. అందుకే బీసీలకు నా సంపూర్ణ మద్దతు. నేను ఓసీ అయినప్పటికీ బీసీల పక్కన నిలబడి పోరాటంలో భాగస్వామ్యమవుతా" అని సంకల్పాన్ని వ్యక్తం చేసినప్పుడు నినాదాలు మిన్నంటాయి.సభలో ఇతర నేతల సంఘీభావం ఉన్నా, బీసీల తీరుపై ఆయన తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు: "40-50 మందితో మాట్లాడటం ముచ్చట్లు మాత్రమేబీ దీనితో ఉద్యమం రాదు. మనం 40 వేలకు పైగా బలంగా రోడ్డెక్కాలి" అని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని, స్థానిక నేతలను తక్షణ చర్యలకై పిలిచి, బీసీ సంరక్షణకు ప్రతి స్థాయిలో ఒత్తిడి జారీ చేయాలని ఆయన కోరారు.సమావేశం ముగియకముందే నవీన్ రావ్ ప్రజలను మరింత పోరాట సన్నద్ధులను చేసి, తదుపరి కార్యాచరణను చర్చించారు. స్థానిక వర్గాల ప్రకారయిఆయన ఇచ్చిన ఈ పిలుపు ప్రాంతీయ బీసీ ఉద్యమంలో ఒక కీలక మలుపుగా ఉంటుందని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.



# యాదాద్రి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి) దంపతులు
- సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలకు సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ దంపతులు దీపావళి శు భాకాంక్షలు తెలిపినారు యాదాద్రి జిల్లా ప్రజలకు వివిధ మండలాల పరిసర గ్రామల ప్రజలు దీపావళి పండుగను మంచిగా జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగాపురం యాదయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల.మల్లేష్ గౌడ్ కట్టెకోల హనుమంతు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# గుండాల మండల ప్రజలకి దీపావళి శుభాకాంక్షలు: ఎస్సై ఏం తేజం రెడ్డి

**దీపావళి పండుగ సంతోషంగా జరుపుకోవాలి విషాదం కారాదు ఎస్సై ఎమ్ తేజం రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ఎస్సై ఏం తేజం రెడ్డి మండల ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దుకాణదారులు లైసెన్స్ కలిగి ఉండాలి,అగ్ని ప్రమాదం జరగకుండా ఫైర్ అలారం,ఫైర్ సిలిండర్,ఇసుక, వాటర్ అందుబాటులో ఉంచుకోవాలి.దీపావళి పండుగ సందర్భంగా సంతోషకరంగా నిర్వహించుకునే సంబరాల్లో భాగంగా చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు బాణసంచా కాలవటం ఆనవాయితీ అన్నారు. బాంబులు కాల్చేటప్పుడు కొంచెం దూరాన్ని పాటిస్తూ కాల్చలి. పెద్దపెద్ద శబ్దాలు కలిగించే బాంబులు వలన చాలా నష్టం జరుగుతుంది.చిన్నపిల్లలు,గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి, వృద్ధులకు,గర్భిణీ స్త్రీలకు చాలా ప్రమాదకరం.కావున తక్కువ శబ్దాలతో కలిగినటువంటి బాంబులను కాల్చలి అన్నారు. గుండాల మండల ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగిపోయి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి జరుపుకునే ఈ వెలుగుల పండుగను గుండాల మండల ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.దీపాల కాంతులతో ప్రతి ఇంటింటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నా పెద్దలందరూ ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలని సూచించారు.ప్రమాదాలకు తావు లేకుండా బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రామన్నపేట మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** రామన్నపేట మండల ప్రజలకు పరిసర గ్రామ ప్రజలకు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపినారు దీపావళి పండుగ అంటేనే తెలంగాణ ఆడపడుచులకు చాలా గొప్ప పండుగని ఆడపడుచులు తమకు ఇష్టమైన గౌరమ్మ తల్లి పాటలు పాడుతూ వారి బంధువులతో గౌరమ్మ తల్లిని తమ కుటుంబంలో నోములు వ్రతాలు పూజలు నిర్వహించి తల్లిని మనస్ఫూర్తిగా కొలుస్తారు గ్రామంలో ఉన్న ప్రజలు చాలా ఆనందంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ తల్లిని కొలుస్తారు ఇంత గొప్ప పండుగను రామన్నపేట మండల ప్రజలు పరిసర గ్రామ ప్రజలు మంచిగా జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపినారు

# ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**గర్దాసు విక్రమ్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రపాలనగరం**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** రామన్నపేట మండల ప్రజలకు ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపినారు దీపావళి పండుగ అంటేనే తెలంగాణ ఆడపడుచులకు చాలా గొప్ప పండుగని ఆడపడుచులు తమకు ఇష్టమైన తల్లి పాటలు పాడుతూ వారి బంధువులతో తల్లిని తమ కుటుంబంలో నోములు వ్రతాలు పూజలు నిర్వహించి తల్లిని మనస్ఫూర్తిగా కొలుస్తారు గ్రామంలో ఉన్న ప్రజలు చాలా ఆనందంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ తల్లిని కొలుస్తారు ఇంత గొప్ప పండుగను రామన్నపేట మండల ప్రజలు పరిసర గ్రామ ప్రజలు మంచిగా జరుపుకోవాలని వారికి శుభాకాంక్షలు తెలిపినారు

# ఘనంగా నోముల విష్ణు (పొంగులేటి) జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నోముల విష్ణు (పొంగులేటి) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవితొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ మాజీ వార్డ్ మెంబర్ సతీష్ యువజన నాయకులు పాక. రాజు చిప్పలపల్లి స్వామి చిప్పలపల్లి జితేందర్ చిప్పలపల్లి సురేష్ యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోతుల బెడదపై కూరెళ్ల గ్రామస్తుల తీర్మానం

- కోతికి 300 రూపాయలు, ఇంటికి 1000 రూపాయలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో ప్రజలు అందరు గ్రామ కూడలి అయిన రచ్చబండ దగ్గర గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉన్నందున వాటిని బంధించి పట్టుకొనే బ్యాచ్ కరీంనగర్ నుండి కూరెళ్ల గ్రామానికి రప్పించి ఒక కోతిని బంధించినందుకు గాను 300 రూపాయల చొప్పున అందరి సమక్షంలో రచ్చబండ దగ్గర తీర్మానించడం అయినది. అందుగ్గాను గ్రామంలో ఉండే ప్రతి ఇల్లుకు 1000 రూపాయలు చొప్పున వసూళ్లు బాధ్యతను కూరెళ్ల గ్రామంలో ఉండే అఖిలపక్ష నాయకులు ప్రతి కుల సంఘం నుండి వసూలు చేయాల్సిందిగా తీర్మానించడం జరిగింది.చాలా రోజులుగా గ్రామంలో కోతుల బెడదతో గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అందకుగాను కోతుల నుంచి శాశ్వతంగా పరిష్కారం కోసం గ్రామ ప్రజలు అంత రచ్చబండ వద్ద సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు.

# మట్టిలో మాణిక్యం... ఎంబీబీఎస్ సీటు సాధించిన జిలకర వంశిక

- నెమరుగోమ్ములు అరుంధతి ప్రవీణ్ రావు
- తన్నీరు లక్ష్మి వెంకటేశ్వర్లు
- ఆశీర్వాదం తీసుకున్న డాక్టర్ వంశీక



**పెద్దవంగర అక్టోబర్ 19 (తొలి అక్షరం )** మండలంలోని వడ్డే కొత్తపెల్లి గ్రామం లో పుట్టిన జిలుకర సరస్వతి పరశురామ్ మొదటి సంతానం జిలుకర వంశీక ఎం బి బి ఎస్ సిట్ సాధించి గ్రామ ప్రజలకు గర్వకారణం గా నిలిచింది అల్ ఇండియా 6000 నిట్ లొ 380 మార్కులు సాధించి ఖమ్మం మమత మెడికల్ కాలేజీ లొ సిట్ సంపాదించింది సిట్ సాందించిన సందర్భంగా తన సొంత గ్రామం లొ పెద్దల ఆశీర్వాదం కోసం నెమరుగోమ్ములు కుటుంబానికి వచ్చి నెమరుగోమ్ములు యతీరాజారావు కుమారులు అయినా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు మరియు తన్నీరు లక్ష్మి వెంకటేశ్వర్లు గారి ఆశీర్వాదం తీసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామం లొ నిరుపేద కుటుంబం లొ పుట్టి కష్టపడి కసితో కృషి తో పట్టుదలతో చదువుకొని ఎం బి బి ఎస్ సిట్ సాధించడం స్థానిక గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు జిలుకర వంశీక తండ్రి పరశురాములు మాట్లాడుతూ నా కూతురు ఇంతటి ర్యాంక్ సాధించడానికి నాకు చాలా గర్వాంగ ఉన్నది అన్నారు అంతే కాకా నా కూతురు చదువులో ఎప్పుడు శురుగ్గా ఉండేది అమ్మాయి విజయం పై గ్రామ ప్రజలు బంధువులు నా తోటి మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తు లొ పేద ప్రజల కోసం నేను వైద్య సేవలు అందిస్తానని తెలియచేసినారు

# క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ హామీ





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 19:** షాద్‌నగర్ పట్టణంలోని పటేల్ రోడ్ మసీదు ఆవరణలో సయ్యద్ అసద్ ముక్తార్ అలీ ఆధ్వర్యంలో వాలీబాల్ ఆర్చివ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, రెండు జట్ల మధ్య జరిగిన పోటీని మొదటి బంతి విసరడం ద్వారా ప్రారంభించారు.ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, క్రీడలు వ్యక్తిలో సృజనాత్మకత, క్రమశిక్షణ, సమయపాలనను పెంపొందిస్తాయని, గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవిత పాఠాలు నేర్చుకోవచ్చని తెలిపారు. క్రీడారంగ అభివృద్ధికి 2.7 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణం చేపడతామని, ప్రస్తుత వాలీబాల్ టోర్నమెంటుకు 5-6 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. క్రీడా మైదానాల అభివృద్ధి, గ్రామస్థాయి పోటీల నిర్వహణతో పాటు, క్రీడలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అన్ని విధాలా సహకరిస్తామని పేర్కొన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, ఐక్యతకు బాటలు వేస్తాయని, రేపటి దేశ భవిష్యత్తు క్రీడల్లో రాణించే యువత చేతుల్లో ఉందని అన్నారు.మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా మాట్లాడుతూ, క్రీడారంగానికి ఇలాంటి ప్రోత్సాహం అందించడం శుభసూచకమని, యువత రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటాలని కోరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సమాజం కలిసి క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాలీబాల్ కిట్లు, నెట్‌లు, క్రీడా సామగ్రిని జట్లకు అందజేశారు. పోటీల అనంతరం విజేతలకు ట్రోఫీని అందజేసి అభినందించారు.సయ్యద్ అసద్ ముక్తార్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, అబ్దుల్ కలీం, సంజీవ్ రెడ్డి, కృష్ణ వంటి స్థానిక పెద్దలు, యువ క్రీడాకారులైన సయ్యద్ వాసిఫ్ అలీ, సయ్యద్ వుజేఫా, మహ్మద్ ఉస్మాన్, సయ్యద్ సద్దాం, ఎండి నజీర్, ఇస్మాయిల్, వర్షిత్ రెడ్డి, వడగంటి విజయ్, శరత్ రాథోడ్, ఏతేశ్యాం, శ్రయంత్, శ్రీశైలం యాదవ్, అర్బజ్, ఫర్హాన్, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, ఖాబిర్, షేక్ ఫయాజ్, బస్వాం, అప్పి, ముబారక్ ఖాన్,మాధవల్, మహేష్, శేఖర్ అప్ప, లక్ష్మణ్, అప్పి, అశోక్, జయ్ ప్రకాష్, అసద్ బాయ్, ముబారక్, దిలీప్, వెంకటేష్ పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: డి.నాగరాజు ఎస్సై రామన్నపేట





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 19:** రామన్నపేట మండల ప్రజలకు పరిసర గ్రామ ప్రజలకురామన్నపేట ఎస్సై డి. నాగరాజు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు మండల వ్యాప్తంగా ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికంగా ఆనందంగా ఉండాలని తెలిపినారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీడి రామ నరసయ్య అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.వారి కుటుంబానికి కాంగ్రెస్ సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సౌజన్యంతో బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# జనావాసాల్లో పందులు.. ప్రజలకు ఇక్కట్లు!



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 19 :** ములుగు మున్సిపాలిటీలోని సుభాష్ కాలనీలో పందులు కూడా స్వైర విహారం చేస్తున్నాయి. జనావాసాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఇంటి ఆవరణలోకి వస్తూ ఉండడంతో నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. ఊరి బయట ఉండాల్సిన పందులను వాటి పెంపకందారులు వదిలేయడంతో పట్టణమంతా తిరుగుతున్నాయి. వీటి కారణంగా వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని ప్రజలు భయపడుతున్నారు. అధికారులు స్పందించి పందులను ఊరు అవతలకు తరిమేయాలని కోరుతున్నారు.

# చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి

- దీపాల కాంతులవలె ప్రతి రైతు ఇంటా వెలుగులు నిండాలి
- మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు
- భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి

**తొలి అక్షరం/మాద్గులపల్లి/అక్టోబర్ 19 :** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని,దీపాల కాంతులవలె మాద్గులపల్లి మండలం లోని ప్రతిరైతు ఇంటవెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా మండల ప్రజలందరికి భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచిసాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో ప్రజ లందరికీ జీవితాలలో చీకట్లు తొలగి పాడి పంటలతో సుఖ సంతోషాలతో అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరు బాణ సంచాపేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని ఆయన సూచించారు.



# చిన్నారుల ప్రాణ రక్షణలో అప్రమత్తత తప్పనిసరి

- తల్లిదండ్రులకు గట్టి హెచ్చరిక జారీ చేసిన ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్
- పాత బావులు, నల్ల బొందలు చిన్నారులకు ముప్పు
- ఇంటి పరిసరాల్లోని శిథిల నిర్మాణాలు తొలగించాలి
- సెప్టిక్ ట్యాంకులు, బీడు ప్రదేశాలపై నిఘా అవసరం
- గ్రామ కమిటీల ముందస్తు చర్యల ప్రాముఖ్యం
- నిరంతర పర్యవేక్షణే చిన్నారి రక్షణకు మార్గం



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 19:** ఇనుగుర్తి మండల పరిధిలో జరిగిన ప్రమాదకర సంఘటనల నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ చిన్నారి ప్రాణాలకు నిర్లక్ష్యం ప్రాణాంతకమవుతుందని, ఒక్క క్షణం జాగ్రత్త తప్పినా తిరుగులేని నష్టాలు సంభవిస్తాయని హెచ్చరించారు.పాత బావులు, నల్ల బొందలు, పాడుబడిన గుంతలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను వెంటనే మూసివేయాలని ఆయన సూచించారు. ఇలాంటి ప్రాంతాల్లో చిన్నారులు చేరకుండా తల్లిదండ్రులు స్వయంగా నిఘా పెట్టాలని కోరారు.ఇంటి పరిసరాల్లో ఉన్న పగిలిన గోడలు, పాడైపోయిన కట్టడాలు, ప్రమాదకర నిర్మాణాలు చిన్నారుల ఆటప్రదేశాలుగా మారకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో కనిపించే బీడు భూములు, తెరిచి ఉన్న సెప్టిక్ ట్యాంకులు, పాడుబడిన బావులు వంటి ప్రదేశాల్లో పెద్దలు మరియు గ్రామ పెద్దలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని చెప్పారు.ప్రమాద ప్రదేశాల గుర్తింపులో గ్రామ కమిటీలు ముందుకు రావాలని, తల్లిదండ్రులతో సమన్వయం చేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు.పిల్లలు బయట ఆడుకునే సమయాల్లో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని, కుటుంబ బాధ్యతలో జాగ్రత్తే ప్రధాన అంచనా కావాలని సూచించారు.

# దీపావళి పండుగ ఆనందం ప్రతి ఇంటిలో వెలిగాలి ..

**మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసీఎల్ అధ్యక్షుడు బొంగర్ల నరేష్ మాదిగ**

**మాడుగులపల్లి మండల ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.**

**చిన్నారులు బాణ సంచాలు కాల్చే క్రమంలో పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి జాగ్రత్తలు పాటిస్తేనే పండుగ**



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 19:** మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసీఎల్ అధ్యక్షుడు బొంగర్ల నరేష్ మాదిగ, దీపావళి పండుగ సందర్భంగా సమీప గ్రామాల ప్రజలందరికీ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ కాంతుల పండుగ వెలుగులు ప్రతి ఇంటిని ఆనందంతో నింపాలని ఆకాంక్షించారు.ఆయన మాట్లాడుతూ, దీపావళి మన కుటుంబాలను మాత్రమే కాదు, మన సంబంధాలను కూడా వెలిగించాలి. ఈ పండుగ వెలుగు మనసులలోని చీకట్లను తొలగించేలా ఉండాలి” అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, “టపాసులు పేల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి. జాగ్రత్తలు పాటిస్తేనే పండుగ నిజమైన ఆనందంగా మారుతుంది” అని సూచించారు.సామరస్యంతో, సంతోషంతో, పర్యావరణానికి హాని కలగకుండా పండుగను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల ఐక్యత పెరగాలని, పరస్పర సహకారం బలపడాలని ఆకాంక్షిస్తూ దీపోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిభకు పట్టం కట్టిన సన్మానం

- నిరుపమాన సేవకు గుర్తింపు
- 5జిల్లాల ఆర్టీసీ ఎస్సీ/ఎస్టి ఎంప్లాయిస్ జోనల్ ప్రెసిడెంట్‌గా ఊర రామకృష్ణ ఎన్నిక




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్19:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజీఎస్ ఆర్టీసీ) లో చిరకాలంగా చురుకైన,నిబద్ధతతో కూడిన సేవలు అందిస్తున్న ఆణిముత్యం తొర్రూరు వాస్తవ్యులు ఊర రామకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది.ఆయన చేసిన నిరుపమానమైన సేవకు గుర్తింపుగా ఐదు జిల్లాల అదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,వరంగల్, ఖమ్మం – ఆర్టీసీ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ ప్రెసిడెంట్‌గా కరీంనగర్ జోన్ తరఫున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన జోనల్ ప్రెసిడెంట్ ఊర రామకృష్ణను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమానికి ప్రపంచ గిన్నిస్‌బుక్ మెధావి, డా.జె.బి. రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం డా. రాజు మాట్లాడుతూ....ఉద్యోగ ధర్మంలో రామకృష్ణ అంకితభావం, తోటి ఉద్యోగుల పట్ల ఆయనకున్న బాధ్యతాయుతమైన వైఖరి ప్రశంసనీయమని కొనియాడారు.ఆయన సేవలను గుర్తించి ఈ కీలకమైన పదవిని అప్పగించడం ద్వారా ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమానికి మరింత కృషి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.**ఉద్యోగుల సంక్షేమానికి నిరంతర కృషి:** ఊర రామకృష్ణ టిజీఎస్ ఆర్టీసీ లో తన సేవలను అందిస్తూనే, తోటి ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో వారి హక్కుల పరిరక్షణలో ముందుండి నడిపించారు.ఇప్పుడు కరీంనగర్ జోన్‌లోని ఐదు జిల్లాల జోనల్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించడం ద్వారా ఆయన విస్తృత స్థాయిలో ఉద్యోగుల సంక్షేమం కోసం పని చేయడానికి అవకాశం లభించింది.ఈ గౌరవం పట్ల రామకృష్ణ కృతజ్ఞతలు తెలుపుతూ...తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంస్థ పురోగతికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నిక, ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తం చేస్తూ ఊర రామకృష్ణ నాయకత్వంలో ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు.

# లండన్‌లో గరికపాటికి ఘన సన్మానం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), అక్టోబర్19:**లండన్ పార్లమెంట్ వేదికగా తెలుగు సంస్కృతికి అరుదైన గౌరవం లభించింది.తెలుగు సంస్కృతి సంఘం ఆధ్వర్యంలో బ్రిటిష్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ కామన్స్ లో బ్రహ్మ శ్రీ,పద్మశ్రీ గరికపాటి నరసింహ రావు కి ఘన సన్మానం జరిగింది.ఎంపీలు వీరేంద్ర శర్మ, వలేరి వాజ్ లు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ గరికపాటి నరసింహ రావు భారతీయ, పాశ్చాత్య సాహిత్యాల మధ్య ఉన్న సంబంధాన్ని, సారూప్యతలను విశ్లేషిస్తూ అద్భుత ప్రసంగం చేశారు. **భారతీయ, పాశ్చాత్య సాహిత్యం:** భారతీయ రచనలకు, పాశ్చాత్య సాహిత్యానికి మధ్య ఉన్న లోతైన సంబంధాన్ని, సారూప్యతలను ఆయన చక్కగా వివరించారు. **రచనల వివరణ:** గరికపాటి రచించిన ‘ఒషెన్ బ్లూస్’ సముద్రం గురించి, ప్రముఖ రచయిత షేక్స్ పియర్ గురించి తాను రాసిన కవితలను సభికులకు వివరించారు. **భారతీయ రచనల విశిష్టత:** భారతీయ రచనలు మంగళ ప్రదంగా మొదలై, మంగళ ప్రదంగా నడుస్తూ, మంగళ ప్రదంగా ముగుస్తాయి అనే అంశాన్ని అద్భుతంగా విశ్లేషించారు. **షేక్స్‌పియర్ రచనలు:** పాశ్చాత్య రచనల్లో అతి ప్రముఖమైన షేక్స్ పియర్ రచనలైన ‘హామ్లెట్’ వంటి వాటిలో పాత్రధారుల అన్ని కోణాలు ఆవిష్కరించబడతాయని ఆయన వివరించారు. **గ్లోబ్ థియేటర్:** లండన్ లోని గ్లోబ్ థియేటర్ లో షేక్స్ పియర్ నాటకాలు ఎంత విజయవంతంగా ప్రదర్శించబడ్డాయో కూడా ఆయన వివరించారు. తెలుగు సంస్కృతికి దక్కిన ఈ గౌరవం పట్ల హాజరైన సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బిట్స్ వ్యవస్థాపకులు సురేష్ మంగళ గిరితో పాటు సభ్యులు రాగసుధా, యశ్వంత్ నూక, అశ్విన్, వాస భరత్ వాస, హర్ష మైనేని, రాజ్ దేవ రపు, శరత్ తమ, సుభాష్ రెడ్డి, షణ్ముఖ్, సుదర్శన్ రెడ్డి, రంజిత్, కాటిపల్లి సచిందర్ రెడ్డి, వివేక్, జయా తులసి తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల కుటుంబానికి పరామర్శ

- గాడిపెల్లి దేవకమ్మకు ఘన నివాళి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),అక్టోబర్ 19:** సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధు, ప్రముఖ జర్నలిస్టులు శ్రీహరి, యాదగిరి,శేఖర్ల మాతృమూర్తి గాడిపెల్లి దేవకమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు.వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వివిధ రంగాల ప్రముఖులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. గాడిపెల్లి దేవకమ్మ మరణ వార్త తెలుసుకున్న నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) మాజీ కోఆర్డినేటర్ సత్యనారాయణ,’ తొలి అక్షరం’ తెలుగు దినపత్రిక జర్నలిస్టు పస్తం సాంబ ఆదివారం చిన్నగూడూరు మండల కేంద్రం లోని వారి నివాసానికి వెళ్లారు.అక్కడ వారు పాత్రికేయుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం దివంగత దేవకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబ పస్తం,సత్యనారాయణ మాట్లాడుతూ...దేవకమ్మ మంచి మనసున్న మాతృమూర్తి అని, సమాజంలో పేరు ప్రఖ్యాతులు పొందిన నలుగురు జర్నలిస్టులను సమాజానికి అందించిన ఘనత ఆమెకే దక్కుతుందని కొనియాడారు. వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ఆ దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వీరి వెంట శ్రీనివాస్, భర్త పురం కొమురెల్లి, గాడిపెల్లి సత్యనారాయణ, కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్ జంపాల చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి మారుపేరు యాదవులు









- ఇందిరా పార్క్ వద్ద శ్రీకృష్ణ సదర్ పండుగ వైభవం
- మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్19:** తెలంగాణ రాష్ట్రంలోని యాదవ సంస్కృతిని ప్రతిబింబించే శ్రీకృష్ణ సదర్ పండుగ (దీపావళి సదర్) ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద అత్యంత వైభవంగా జరిగింది.మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కనులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... యాదవుల పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉన్న ప్రత్యేక గౌరవాన్ని ప్రస్తావించారు.యాదవ సమాజం సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు కలిగి ఉందని ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న యావత్ యాదవులు నమ్మకానికి మారుపేరుగా నిలుస్తున్నారని పెద్ద ఎత్తున కొనియాడారు. వారి కృషి, నిబద్ధత రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. **పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు:** ఈ సదర్ పండుగ ఉత్సవాల్లో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు పాల్గొని దీపావళి, సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ మంత్రివర్యులు వాకాటి శ్రీహరి,పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ వివేక్ వెంకటస్వామి లు యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ యాదవుల జీవితాల్లో మరింత వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో పలువురు యాదవ సంఘాల నాయకులు కీలక పాత్ర పోషించారు.సాంప్రదాయ దున్నపోతుల ప్రదర్శనలు, నృత్యాలతో ఇందిరా పార్క్ ప్రాంతం సందడిగా మారింది. టిజిఓఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్,కార్యదర్శి చోళ ఓం ప్రకాష్ యాదవ్ తో పాటు బడేటి చిన్న యాదవ్,కన్నెబోయిన రమేష్ యాదవ్, నక్క తేజ యాదవ్, మన్యమైన గోపాల్ యాదవ్, మన్నేబోయిన విజయ్ కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, ఎంబి దుర్గా మాధవి యాదవ్, కల్పనా ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.